పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి వర్యులు పి. నారాయణ ఆదేశాల మేరకు స్వచ్ఛ నెల్లూరు సాకారానికై నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని డివిజన్లలోని డ్రెయిన్లలో పూడికతీత పనులు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులను చేస్తున్నట్లు కమిషనర్ సూర్యతేజ తెలిపారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా శనివారం నాడు స్థానిక 45 వ డివిజన్ వేదం వారి అగ్రహారం, మిలటరీ కాలనీ, కొండా యపాలెం, రంగనాయకుల పేట, బ్రహ్మానం దపురం, గాంధీ గిరిజన కాలనీ, కపాడిపాలెం, సంతపేట మార్కెట్టు ప్రాంతాల్లో జరుగుతున్న డ్రైన కాలువల పూడికతీత పనులను కమిషనర్ పర్యవేక్షించారు.



అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య సేవలను అందిస్తున్నామని కమిషనర్ సూర్యతేజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పేదల ఇళ్లల్లో ఉచిత గ్యాస్..!

కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇవ్వడానికి విధివిధానాలు సిద్ధం చేసింది. జిల్లా వ్యాపితంగా 7,33,520 మంది తెల్లరేషన్ కార్డుదారులకు లబ్ధిచేకూరనుంది. దీపం నుంచి ఈ పథకం అమల్లోకి రానుంది. ప్రతి నాలుగు నెలలకొకసారి సిలెండర్ నగదు బ్యాంక్ ఖాతాల్లో వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకోసం తెల్లరేషన్‌కార్డు, ఆధార్, గ్యాస్ కనెక్షన్, ఇతర శాఖల డేటాబేస్‌తో సరిచేసే ప్రక్రియ పత్రాలంటే సరిపోతుంది. ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ అమల్లో భాగంగా దీనిని అమలు చేస్తుంది.

- ❍7.33 లక్షల మందికి అర్హత
- ❍ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు
- ❍మహిళా ఖాతాల్లో నగదు జమ
- ❍విధి విధానాలు ప్రకటించిన ప్రభుత్వం



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం మరో నూతన పథకానికి శ్రీకారం చుడుతోంది. ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి అనేక కసరత్తులు చేస్తుంది. ఇటీవల నూతన ఇసుక, మద్యం పాలసీలు తీసుకొచ్చారు. అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడంతోపాటు, పింఛన్‌దారులు గణనీయంగా పింఛన్ పెంచింది. అన్నా క్యాంటీన్, పింఛన్ విధానం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొత్త పింఛన్ కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర వ్యాపితంగా దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకానికి శ్రీకారం చుడుతున్నారు. శుక్రవారం దీనికి సంబందించి అధికారులు విధివిధానాలు ప్రకటించారు. ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు ఇవ్వనున్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒక గ్యాస్ నగదు వినియోగదారుల ఖాతాల్లో జమచేసే యోచనలో ఉన్నారు. జిల్లా వ్యాపితంగా తెల్లరేషన్‌కార్డుదారులు 7,33,520 మంది ఉన్నారు. వీరంతా బియ్యం కార్డు కలిగి రేషన్ తీసుకుంటున్నారు. నిరుపేదలుగా గుర్తించిన వారికి ఉచిత గ్యాస్ ఇవ్వనున్నారు. ప్రతి నెలా ఒక గ్యాస్ సిలెండర్ కుటుంబం వాడుకుంటుంది. అందులో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలెండర్ ఉచితంగా ఇవ్వనున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వార గ్యాస్ బుక్‌చేసుకుంటున్నారు. కొందరు నేరుగా వెళ్లి గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. ప్రభుత్వం కేవలం రేషన్ కార్డు ఆధారంగా దీనిని అమలు చేస్తున్నారు.

ఈ పథకం వర్తించాలంటే 1. ఎల్‌పిజి గ్యాస్ కనెక్షన్ ఉండాలి. 2. ఆధార్ నెంబర్ 3. బియ్యం కార్డు 4. ఇతర శాఖల డేటాతో సరిపోయేలా పై మూడు ఉండాలి. దీని ఆధారంగా నేరుగా ఉచిత సిలెండర్ వస్తుంది. సంవత్సరానికి మూడు సిలెండర్లు, అంటే నాలుగు నెలలకు ఒక సిలెండర్ ఉచితంగా ఇవ్వనున్నారు. గ్యాస్ కంపెనీ నుంచి ఎంత ధర చెల్లించి మనం సిలెండర్ తీసుకున్నామో, అంతే మొత్తం బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. ఇప్పటికే ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ వినియోగదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనిని అమలు చేయనున్నారు.

సిలెండర్లు ఇలా ఇస్తారు....!

రాష్ట్ర ప్రభుత్వ ఉచిత సిలెండర్ ఇలా ఇవ్వనున్నారు. ఎల్‌పిజి సిలెండర్లు ఏడాదికి మూడు ఇస్తారు. మొదటిది ఈనెల 31 తేదీ నుండి మార్చి 2025 తేదీ లోపు ఒకటి ఇస్తారు. రెండోది 2025 ఏప్రిల్ 1 నుంచి జులై 31 తేదీ ఇస్తారు. మూడోది ఆగస్టు 1 నుంచి నవంబర్ 31లోపు మరొకటి ఇవ్వనున్నారు. ఈ సమయంలో గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని డిఎస్‌ఒ డి. వెంకటరమణ తెలిపారు. జిల్లా ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇస్తున్న పథకం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో గ్యాస్ కంపెనీలు సిలెండర్ ధరలు పెంచకుండా చూడాలని కోరుతున్నారు.

పాఠశాల వద్ద మద్యం షాపు

తోటపల్లిగూడూరు : ప్రభుత్వ పాఠశాలలకు 200 మీటర్ల దూరం వరకు గుట్కా, పాన్, సిగరెట్లు అమ్మే షాపులు ఉండకూడదని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ స్కూళ్ల సమీ పంలోని పరిస్థితుల పర్యవేక్షణ బాధ్యతలను ఎఎన్ఎం లపై పెట్టింది. అయితే పాఠశాలల మద్యం షాపు పెట్టిన వైనం పలువురిని విస్తుపోయేలా చేస్తోంది. నెల్లూరు రూ రల్ మండలం ధనలక్ష్మిపురంలో బాలాజీ పేర ఓ కొత్త మద్యం దుకాణం వెలిసింది. దీనిపై విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పం దించి పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దు కాణాన్ని మరోచోటికి తరలించాలని విద్యార్థుల తల్లిదం డ్రులు కోరుతున్నారు.



లబ్ధిదారుల వివరాలు సేకరించాలి

నెల్లూరు : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరచాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు. కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం కాల్ సెంటర్ నిర్వహణను పరి శీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ యోజన అనేది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన కేంద్ర రంగ పథకమని తెలిపారు. టి.పి.ఆర్.ఓ బాలక్రిష్ణ పాల్గొన్నారు.

డిఇఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాకు నూతన విద్యాశాఖ అధికారిగా డైట్ కళాశాలకు చెందిన సీనియర్ అధ్యాపకులు ఆర్.బాలాజీరావును నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఓ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బాలాజీరావుకు పలువురు అభినందనలు తెలిపారు.

'ఎస్ఆర్‌కె' విద్యార్థుల దాతృత్వం

ప్రజాశక్తి -నెల్లూరు : స్థానిక మాగుంట లే అవుట్‌లోని విశ్వ సాయి డాక్టర్ ఎస్ఆర్‌కె స్కూల్ విద్యార్థులు శనివారం నెల్లూరు పట్టణంలో బిబినగర్‌లోని మదర్ థెరిస్సా చారిటీ హోమ్‌ను సందర్శించారు. దాదాపు రెండు లక్షలు విలువైన వంటి బియ్యం పప్పు ధాన్యాలు చింతపండు బెల్లం, దుస్తులు, అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. చైర్మన్ ఎం సత్యనారాయణ, డైరెక్టర్ జి కష్ణమోహన్ పాల్గొని అభినందనలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన ప్రిన్సిపాల్ ఎస్ రఘురాం ఉపా ధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు

పంచాయతీలకు నిధుల్లేక .. అభివృద్ధి శూన్యం..

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పంచాయతీలకు నిధుల్లేక గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి కుంటుపడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని సిపిఎం ఆత్మకూరు రూరల్, ఎఎస్‌పేట మండలాల ప్రథమ మహాసభ కామ్రేడ్ ఖాజావలి ప్రాంగణం చెర్లో సుబ్బరామిరెడ్డి భవనంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. తొలుత పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాం ఏచూరి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆత్మకూరు రూరల్, ఏఎస్ పేట మండలాల ప్రథమ మహాసభను నిర్వహిం చారు.. ఏడుగురును కమిటీ సభ్యులుగా రెండు మండలాలకు వారు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఏడుగురిలో మురగళ్ల గ్రామానికి చెందిన పోలిపోగు వెంకటేశ్వర్లు రెండు మండలాల ఏరియా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ సిపిఎం ప్రజల సమస్యల కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. కొత్తగా ఏర్పడ్డ నూతన కమిటీ సభ్యులు ప్రజా సమస్యలపై ప్రతినిత్యం పోరాడే విధంగా పనిచేయాలన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు నిధులు ఇచ్చేవన్నారు. ప్రస్తుతం కనీసం వీధి దీపాల ఏర్పాటుకు కూడా పంచాయతిలలో నిధులు లేని పరిస్థితి ఉందని విమర్శించారు.

ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

పోలిపోగు వెంకటేశ్వర్లు ఏరియా కార్యదర్శి, తోడేటి రఘురామ్, మొగల్ నిస్సార్, అస్లాం, ముత్యాల శ్రీనివాసులు, పూలు పోగు పెంచలయ్య, పుట్టపల్లి చిన్నయ్యలను నూతన కమిటీలో ఎన్నుకున్నారు.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలివెంగయ్య, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి , సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, ప్రజా గాయకుడు గద్దర్ బాబు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం



ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం ప్రారంభిం చారు. తొలుత పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిడి వెంకటేశ్వర్లు లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వ కార్డును ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదగా స్వీకరించారు. కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పొడపాటి మల్లికార్జున, కాకు మని బసవేశ్వరరావు రూ. లక్షతో శాశ్వత సభ్యత్వ నమోదు కార్డును ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వర రావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, ప్రసాద్ ఉన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి

నెల్లూరు : రేపటి ప్రపంచానికి నిపుణులైన మానవ వనరులను అందించే క్రమంలో బాలల హక్కులను పరిరక్షించే ప్రధాన భూమిక ఉపాధ్యాయులదేనని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి. పద్మావతి పేర్కొన్నారు.శనివారం కస్తూర్బా కళాక్షేత్రంలో జిల్లా లోని ప్రభుత్వ, ప్రయివేటు, పాఠశాలలు, కళాశాలల్లో బాలల హక్కుల పరిరక్షణ అమలు జరుగుతున్న తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

అక్రమాలపై చర్యలు తీసుకోండి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : గత ప్రభుత్వంహయాంలో నియోజకవర్గంలోని పంచాయితీల్లో జరిగిన అక్రమాలపై కలెక్టర్ ఆనంద్‌కు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఓ.ఆనంద్‌ని శనివారం ఆయన కలెక్టరేట్‌లో కలిశారు. కందుకూరు నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో కొన్ని పంచాయతీలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదు చేశారు. వైసిపి సర్పంచులు ఉన్న కొన్ని పంచాయతీలో శానిటేషన్ చేయకుండా, వీధిలైట్లు, రోడ్లు వేయకుండా అధికారులు అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నాయకులు దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలిపారు.



దాడి చేశారని ఫిర్యాదు..

ప్రజాశక్తి-గుడ్లూరు : భర్త ఇంట్లో లేని సమయంలో కోడలు అరుణపై అత్త, ఆడబిడ్డ దాడి చేశారు. ఈ సంఘటన మండలంలోని రావూరు ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది. కూలి పనికి పోయిన భర్త తిరిగి ఇంటికి వచ్చి భార్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం గుడ్లూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని అత్త, ఆడబిడ్డపై శనివారం రాత్రి ఫిర్యాదు చేశారు. చిన్నపిల్లల ను సముదాయిస్తూ ఉండగా పెంచుకున్న అత్త, ఆడబిడ్డ కోడలుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. విచారించి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకటరావు తెలిపారు.

ఎన్‌టిఆర్ వైద్య సేవ జిల్లా కో ఆర్డినేటర్‌గా సుధీర్ కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు : డాక్టరు ఎన్‌టిఆర్ వైద్యసేవా జిల్లా కో ఆర్డినేటర్‌గా డాక్టరు ఎన్.వి.సుధీర్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వూలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రానికి ఉత్తర్వూలు అందాయి. శనివారం ఉదయం జిల్లాకు చేరుకున్న డాక్టరు ఎన్.వి. సుధీర్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.కలెక్టర్ ఓ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని పాలూరు 33/11కెవి సబ్‌స్టేషన్‌లో నెలనెలా జరిగే మెయిన్‌టెన్స్‌లో భాగంగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసింహం తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి పాలూరు, దొండపాడు, సినిగేవారిపాలెం, మదన గోపాలపురం, శ్రీరంగరాజపురం గ్రామస్తులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

వెంకంపేటలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని వెంకంపేట గ్రామంలో నెలకొన్న పారిశుధ్య సమస్యను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో శనివారం ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు, గుడ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మారుతి రావు గ్రామాన్ని సందర్శించారు. రోడ్లపై పేడ దిబ్బలు ఉండటంతో వాటి కారణంగా దోమలు విజృంభించకుండా గ్రామంలో బ్లీచింగ్ చల్లించారు. హౌసింగ్ ఎఇ, ఎపిఒ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాల సిబ్బంది, ఆశ వర్కర్లు మరియు గ్రామ నాయకులు తలపనేని వరదయ్య, పి ప్రసాద్, అరుమల్ల లక్ష్మయ్య, బినేది మల్లయ్య తదితరులు ఉన్నారు.

'మాలకొండ'లో యాత్రికుల సందడి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. స్వామి వారి ఆదాయం రూ.625180 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ సాగర్ బాబు తెలిపారు.ఆ ఆదాయం వివిధ రూపాలోల వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో రౌడీషీటర్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని పోలీసు అధికారులకు ఎస్పి జి.కృష్ణకాంత్ ఆదేశించారు. శనివారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సలహాలు, సూచనలు చేశారు.

ఇళ్ల మధ్య మద్యం షాపులను తొలగించాల్సిందే..!

సిపిఎం నగర కమిటీ డిమాండ్



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు


ప్రజాశక్తి-నెల్లూరు : జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం చేసిన మద్యం షాపులను సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. శనివారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గ పరిధిలో జనవాసాల మధ్య బ్రాందీ షాపుల ఏర్పాటును నిలిపివేయాలని, బెల్ట్ షాపుల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుంచి వి ఆర్ సి సెంటర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు షేక్ మస్తాన్‌బీ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ పేరుతో మద్యాన్ని ఏరులై పారించడానికి ప్రణాళికలు సిద్ధం చేసిందని విమర్శించారు. నగర నియోజకవర్గ పరిధిలో అనేక చోట్ల మహిళలు వీధుల్లోకి వచ్చి తమ ఇళ్ల మధ్య మద్యం షాపులు పెట్టొద్దని అభ్యంతరం చెబుతున్నారన్నారు. స్థానిక మహిళలు ప్రజలు అభ్యంతరం పెట్టిన చోట తక్షణమే మద్యం షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు, పి సూర్యనారాయణ,కాయంబు శ్రీనివాసులు నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ,పి చంద్రారెడ్డి,ఎన్.వి సుబ్బమ్మ, మూలం ప్రసాద్, షేక్ ఫయాజ్, అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, కె చెంగయ్య,ఆవుల పెంచలయ్య,కె. ఏమేలు, ఎం. చిరంజీవి,షేక్ జాఫర్, శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మద్యం షాపు ఏర్పాటు చేయొద్దు

నగర నియోజకవర్గ పరిధి, మైపాడు రోడ్లోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో బ్రాందీ షాపు ఏర్పాటు ఆపాలని ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు నిరసన చేపట్టారు. శనివారం శ్రీనివాసర నగర్ ప్రాంతంలో స్థానిక మహిళలు గత పది రోజుల నుంచి చేస్తున్న నిరసన శిబిరానికి విచ్చేసిన ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.శివకుమారి, షేక్.మస్తాన్ బీ, నగర అధ్యక్ష కార్యదర్శులు ఎన్.వి సుబ్బమ్మ , కత్తి పద్మ మద్దతు తెలిపారు. ఐద్వా నాయకులు,కార్యకర్తలు, స్థానిక మహిళలు ధనమ్మ, అరుణ,ఖాజాబీ, లక్ష్మీప్రియ, రత్నమ్మ, హాజరత్తమ్మ,కొండమ్మ, ఆదిలక్ష్మి, రమీజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా కాకుటూరు రోడ్డు..

పట్టించుకోని పాలకులు - దశాబ్ధాలుగా ప్రజల అవస్థలు



గుంటలలో నీరు చేరి అధ్వానంగా ఉన్న రోడ్డు

ప్రజాశక్తి - కందుకూరు : కందుకూరుకు సమీ పంలోని వలేటివారిపాలెం మండలం పరిధిలోని కాకుటూరు గ్రామానికి వెళ్లే రోడ్డు అత్యంత అధ్వాన్నంగా మారింది. పామూరు రోడ్డు జాతీయ రహదారి నుంచి కేవలం కిలోమీటర్ దూరంలోనే ఉన్న ఈ గ్రామానికి ఇప్పటివరకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం గమనార్హం. చినుకు పడితే చాలు అడుగుకొక గుంటలతో రోడ్డుమీద ప్రయాణం యాతనగా ఉంటుంది. ప్రభుత్వాలు మారినా కాకుటూరు రోడ్డును పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. 1994 - 99 కాలం మధ్య కాలి బాటగా ఉన్న ఈ రోడ్డును అప్పటి ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం హయాంలో పిచ్చి చెట్లు తొలగించి గ్రావెల్ రోడ్డుగా మార్చారు. అప్పటి నుండి ఈ నాటికి సరైన రోడ్డు సౌకర్యం లేక కాకుటూరు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ రోడ్డుకు అనుసంధానంగా కందుకూరు మండల పరిధిలోని కంచరగుంట గ్రామం ఉంది. దాదాపు 1500కు పైగా జనాభా ఉన్న కాకుటూరు గ్రామ పంచాయతీలో అధిక శాతం మంది ఉదయం లేచింది మొదలుకొని కందుకూరు పట్టణం, పరిసర ప్రాంతాల్లో రోజువారి కూలీ పనులకు వచ్చి తిరిగి సాయం త్రానికి గ్రామాలకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో రాత్రి సమయాల్లో తిరిగి గ్రామానికి వెళ్లే కాలి బాటసారులు, వాహన చోదకులు నిత్యం ప్రమాదాల భారిన పడుతున్నారు. రోడ్డు దుస్థితిని గమనించిన కాకుటూరు గ్రామస్తుడు, నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు పొడపాటి సుధాకర్ గతంలో తన సొంత నిధులు రూ 4 లక్షలకు పైగా వెచ్చించి గ్రావెల్, కంకర చిప్స్ తో రోడ్డును కొంతమేర నిర్మించారు. అయినప్పటికీ పది రోజుల కిందట కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మళ్లీ గుంటలతో యధాస్థితికి చేరింది. గ్రామానికి ఉపాధి నిధులూ కరువే.. వలేటివారిపాలెం మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణానికి మండలానికి రూ 3 కోట్లు చొప్పున నియోజకవర్గానికి 17 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులను కేటాయించారు. వలేటివారిపాలెం మండలా నికి కేటాయించిన రూ 3 కోట్ల నిధులలో ఎంఎల్ఎ సూచించిన గ్రామాలకే అత్యధిక నిధులు కేటాయించి కొన్ని గ్రామాలను పూర్తిగా వదిలేశారు. వలేటివారిపాలెంలో కొన్ని అంతర్గత రోడ్లు దుర్భర స్థితిలో ఉన్నాయి. అయినప్పటికీ ఒక్క రూపాయి మండల కేంద్రానికి కేటాయిం చకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఇదే కోవలో కాకుటూరు గ్రామం ఉండటం పట్ల గ్రామస్తులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి గ్రామస్తుల ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని కాకుటూరుకు నిధులు కేటాయించి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఎరదమయంగా కాకుటూరు రోడ్డు

ఇసుక రీచ్‌లపై తమ్ముళ్ల కర్ర పెత్తనం..!

రహదారులు తవ్వివేత..

ట్రాక్టర్, జెసిబిలు వారి అనుమతి ఉంటేనే

ఉచితం మాటున అడ్డదారి వ్యవహారం

రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తెలుగు తమ్ముళ్లే అడ్డంకులు సృష్టిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే ఉచిత ఇసుక ఇవ్వాలని ఆదేశించినా, ఎక్కడా తలదూర్చొద్దని చెప్పినా మాట వినడం లేదు. సర్వేపల్లి నియోజకవర్గంలోని విరువూరు రీచ్‌కు వెళ్లే దారిని అడ్డంగా తవ్వేశారు. పడమటి కంభంపాడు, మినగల్లు, పల్లెపాడు రీచ్‌ల్లో ఉచిత ఇసుక సజావుగా అమలుకావడం లేదు. ఇక్కడ ఇసుక లోడింగ్, అన్‌లోడింగ్, ట్రాకర్లు, టిప్పర్లు, జెసిబిలు నేతల సిఫార్సుల మేరకే రీచ్‌ల్లోకి రావాల్సి ఉంటుంది. సామాన్యులు రీచ్‌ల వైపు వెళ్లకుండా కట్టడి చేస్తున్నట్లు తెలుస్తోంది. మైనింగ్, పోలీసు, రెవెన్యూ అధికారులు మౌనంగా ఉన్నారనే విమర్శలు వస్తున్నాయి. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఉచితంగా ఇసుక తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానానికి టిడిపి నేతలు, కార్యకర్తలే తూట్లు పొడుస్తుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం, మద్యం పాలసీలో జోక్యం చేసుకోవద్దని సిఎం హెచ్చరించినా ఆగడం లేదు. ఆయన మాట ఆయనది, మా దారి మాది అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇటీవల జిల్లాలోని నాలుగు రీచ్‌లకు టెండర్లు పిలిచిన విషయం తెలిసిందే. విరువూరు,. పడమటి కంభంపాడు, మినగల్లు, పల్లెపాడులో రీచ్‌లు ఏర్పాటు చేయాలని చూశారు. టెండర్లు పిలిచినా అనేక కారణాలతో ప్రజల్లో విమర్శలు వచ్చాయి. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచిత ఇసుక విధానం ఖచ్చితంగా అమలుచేయాలని ఆదేశించారు. కాలువలు, వాగుల్లో ట్రాకర్లలో ఉచితంగా ఇసుక తీసుకెళ్లవచ్చునని తేల్చి చెప్పారు. ఇక్కడ రీచ్‌ల్లో నుంచి ట్రాకర్లు, ఇతర వాహనాలు ఇసుక తీసుకోడానికి అవకాశం లేకుండా అధికారపార్టీనేతలు ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలం, విరువూరు రీచ్‌ల్లో టిడిపికి చెందిన ఓ నాయకుల నామినేటేడ్ పద్ధతిలో ఐదువేల టన్నులు ఇసుక తీసుకోడానికి అనమతి తీసుకున్నట్లు తెలిసింది. ఈ రీచ్ నుంచి ఇతరులు ఎవరూ ఉచితంగా ఇసుక తీసుకుపోడానికి అవకాశం లేకుండా శుక్రవారం రాత్రి పొదలకూరు- విరువూరు మార్గంలోని రీచ్‌కు వెళ్లకుండా అడ్డంగా జెసిబిలతో గుంతలు తీశారు. ఈ మార్గంలో ఒక్క దారిలో తను మాత్రమే ఇసుక తీసుకెళ్లడానికి అనువుగా రహదారి ఉంచుకు న్నారు. మిగిలిన రీచ్‌ల్లో ట్రాకర్లు, జెసిబిలు, ఇతర వాహనాలు టిడిపి నేతలు అనుమతి లేకుండా వెళ్లనీయడం లేదు. అక్కడ వారికి సంబందించిన వాహనాలు మాత్రమే రీచ్‌ల్లోకి అనుమతిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి మీడియా ముఖంగా పదేపదే ఉచితంగా వాహనాల్లో తీసుకెళ్ల వచ్చునని చెబుతున్నా కింద స్థాయిలో అమలు జరగడం లేదు. తమకు ఎన్నికల్లో పనిచేన నేతలు, కార్యకర్తలకు వాహనాలు కేటాయి స్తున్నారనే విమర్శలున్నాయి, ట్రాక్టర్‌కు రూ.500, టిప్పర్‌కు రూ.వెయ్యి చొప్పున టోల్ వసూళ్లు చేయడంతోపాటు, తమ పార్టీనేతలు పెట్టిన వాహనాలే ఉపయోగిం చాలనేలా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ విధానం ప్రభుత్వానికి, టిడిపికి తీవ్ర నష్టం చేకూర్చేతుంది. ఇప్పటికే ఆపార్టీ ముఖ్య నేతలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇది ఇలానే కొనసాగితే ఇసుక విని యోగదారుల నుంచి వ్యతిరేకత వస్తుందని తెలియజేశారు.



విరువూరు రీచ్‌ల్లోకి వెళ్లకుండా అడ్డంగా జెసిబిలతో తవ్వేసిన దృశ్యం

స్నేహపూర్వక సంబంధాలకు కృషి : ఎస్‌పి

నెల్లూరు : పోలీసులకు, ప్రజలకు మధ్య మంచి స్నేహపూర్వరకమైన సంబంధాలను కొనసాగించాలన్న ఆలోచనతో పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి జి. కష్ణకాంత్ స్పష్టం చేశారు. శనివారం పోలీస్ గ్రౌండ్ నందు దాదాపు 800 మంది స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం చేపట్టారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఓపెన్ హౌస్‌లో విద్యార్థులతో సరదాగా ముచ్చటించి ఆయుధాలపై అవగాహన కల్పించారు.

2025 నాటికి టిబి రహిత జిల్లా

నెల్లూరు : జిల్లా ను టీ.బి (క్షయ)రహిత జిల్లాగా చేయడానికి వైద్య ఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి టీ.బి ఫోరం సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశంలో 2025 నాటికి టీ.బి నివారించడం తో పాటు ఒక్క మరణం జరగకూడదనే విజన్ తో ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. టీ.బి వ్యాధి గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

అందరి సహకారంతో 'విఎస్‌యు' అభివృద్ధికి కృషి

ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ్ భాస్కరరావు



ఎస్. విజయ భాస్కరరావు, ఉపకులపతి, విఎస్‌యు

ప్రజాశక్తి -వెంకటాచలం : అందరి సహ కారంతో విశ్వ విద్యాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు శ్రీ విక్రమ సింహపురి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య. ఎస్ విజయ్ భాస్కరరావు పేర్కొన్నారు. ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించి వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన శనివారం యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వందరోజుల్లో విశ్వ విద్యాలయ అభివృద్ధి తీసుకున్న కార్యక్రమాలను, అనుభవాలను పంచుకున్నారు. విశ్వవిద్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించిన అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో అనేక సమావేశాలు నిర్వహించామన్నారు. అనుబంధ కళాశాలలను సందర్శిం చానన్నారు. ఈ వంద రోజుల్లో అన్ని విధాలా సహకరించిన అధ్యా పకులు, అధ్యా పకేతర సిబ్బంది, మీడియా మిత్రులకు అభినం దనలు తెలిపారు. భవిష్యత్తు లోనూ విశ్వ విద్యాలయ అభివృద్ధికి అనేక కార్య క్రమాలు చేపడతా మన్నారు. డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణత పొందలేని విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష రాసుకునేందుకు చివరి అవకాశంగా వన్‌టైమ్ ఆపర్చునిటీ కింద త్వరలో అవకాశం కల్పిస్తున్నట్లు విసి విజయ్ భాస్కరరావు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. విజయ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆర్.మధుమతి, పరీక్షల సహాయక నియంత్రణ అధికారి డాక్టర్ పి.సుజాత, డాక్టర్ ఎ.శివ శంకర్ రెడ్డి, డాక్టర్ శ్రీ కన్య రావు , డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ సాయి ప్రసాద్ రెడ్డి, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్, సూపరిం టెండెంట్ జి.రామకృష్ణ పాల్గొన్నారు.

వన్‌టైమ్ ఆపర్చునిటీ కల్పించే కోర్సులు ఇవే..

యుజి : డిగ్రీకి 2010-2011 అకడమిక్ ఇయర్ నుంచి 2014-2015 వరకు కల్పిస్తున్నట్లు తెలిపారు. సిబిఎస్ఇ పద్ధతిన 2015-2016 నుండి 2018-2019 వరకు కల్పిస్తున్నట్లు తెలిపారు.

పీజీ : పిజి విఎస్‌యు కళాశాలు : పీజీ విఎస్‌యు కళాశాలలకు 2008-2009 నుండి 2019-2020 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

పిజి (అనుబంధ కళాశాలలు): 2010-2011 నుంచి 2019-2020 వరకూ ఆవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్/ మాస్టర్ ఆఫ్ టూరిజం మేనేజ్‌మెంట్/ మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ వి ఎస్ యూ కళాశాల: 2008-2009 నుంచి 2019-2020 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రొఫెషనల్ కోర్సులకు.. మూడేళ్ల ఎల్.ఎల్.బికి 2010-2011 నుంచి 2018-2019 వరకు, ఐదేళ్ల బి.ఎ ఎల్.ఎల్.బి 2014-2015 నుండి 2015-2016 వరకు కల్పిస్తున్నట్లు తెలిపారు. బి.ఇ.డికి 2010 -11 నుంచి 2021 -2022 వరకూ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. బిపిఇడికి 2015 నుంచి 2022 వరకు ఎంపిఇడికి 2016 నుంచి 2021 -22 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఇదే ఆఖరి అవకాశమన్నారు. హెల్ప్ లైన్ నెంబర్‌కు 917730943084 సంప్రదించాలని సూచించారు.

వైజ్ఞానిక అంశాలపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: కావలి పాతూరులోని రత్నం హైస్కూల్లో శనివారం జేవీవీ పట్టణ శాఖ,కోశాధికారి,సుబ్బారామయ్య అధ్యక్షతన "విద్యార్థుల వికాసంపై మీడియా ప్రభావం ","భావిపౌరుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం దోహదపడే అంశాలు ","పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల బాధ్యత "అనే అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్యవర్గ సభ్యులు సి. శారద,సి.హెచ్.కల్యాణ్ , పి.జానకిరామ్ ,కే.హరినారపరెడ్డి,పాల్గొని ఉపన్యసించారు .రత్నం హైస్కూల్ హెడ్ మాస్టర్ సాంబశివ రెడ్డి , పాఠశాల 8,9,10 తరగతుల విద్యార్థులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. కౌమరదశలో విద్యార్థులు విద్యతోపాటు, వినయం, వివేకం ,సంపూర్ణ వికాసం పొందాలని,తరగతి పుస్తకాన్నే మాత్రమే ఆధార పడక , గ్రంథాలయాలకు వెళ్లి, విజ్ఞాన ఆర్జించాలన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులు, పరిస్థితులను తెలుసుకో వాలన్నారు.టీవీ ఛానల్స్ , సామాజిక మీడియాలో మంచిని మాత్రం గ్రహించి, వికాసం పొందాలన్నారు.సంపూర్ణ వ్యక్తులుగా భావిభారత ఉత్తమ పౌరులుగా ఎదగాలని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరు చిన్నతనంలో మొక్కలను నాటి పెంచాలని సి. శారద చెప్పారు.పోటీప్రపంచంలో ముందుకు పోయే క్రమంలో మంచి చెడులను గమనించి ఎదగాలన్నారు.స్నేహితులను ఎంపికచేయడంలో వ్యక్తిత్వ వికాసం పెంపొందించు కోవాలని జానకిరామ్ చెప్పారు.లక్ష్యంఏర్పరచుకుని ,గమ్యసాధనలో విశ్లేషణతో ప్రయత్నం చాలని హరినారపరెడ్డి తెలిపారు. పర్యావరణ ప్రాధాన్యతలో నేపాల్ చక్కటి సిద్ధాంతాలు ఆచరణలో , ట్రాఫిక్ సూత్రా లను పాటిస్తున్నారని,విద్యార్థులకు ఈఅవగాహనా సదస్సులో వివరంగా చెప్పారు.జనవిజ్ఞానవేదిక ఆశయాలను అర్థంచేసుకుని తల్లిదండ్రులను జేవీవీలో సభ్యులుగా చేర్చాలని చెప్పారు." చెకుముకి " బాలల సైన్స్ పత్రికచందా దారులుగా చేరి, విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు.



కావలి డిపో నుంచి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-కావలి: కార్తీకమాసం సందర్భంగా కావలి నుంచి వివిధ శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపనున్నట్లు ఏపిఎస్ ఆర్టీసి కావలి డిపో మేనేజర్ రాఘురు శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణికులు, భక్తులు కోరిన విధంగా శ్రీశైలం, అరుణాచలం, పంచారామ క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామంలకు ప్రత్యేక బస్సులను నడుపుతామన్నారు. సదరు శైవక్షేత్రాలను సందర్శించుకోవాలనుకునే భక్తులు ఇతర వివరాలకుఅసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) లేదా ట్రాఫిక్ సూపరింటెండెంట్ లను 9966009395, 9493913989 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు. పై సర్వీస్ లకు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉంటుంది.కావలి పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సురక్షితంగా, సౌకర్యవంతంగా కార్తీకమాసంలో శైవక్షేత్రాలు సందర్శించుకోవాలని పేర్కొన్నారు.

తూతూమంత్రంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-వరికుంటపాడు: సర్వసభ్య సమావేశానికి అధికారులు, నాయకులు నామమాత్రంగా హాజరయ్యారు. మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశంలో వాస్తవంగా గ్రామాలలో సమస్యలు ఏవైనా గుర్తించి వారి దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు పరిష్కా దిశగా పనిచేసి ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. అటువంటిదానికి మండల సమావేశానికి దుమ్మా కొడితే సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతాయో అధికారులకు, ప్రజా ప్రతి నిధులకు ఎరుక. శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గౌతమ వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన జరిగింది. అధికారులు, నాయకుల గైర్హాజరుపై జెడ్పిటిసి రావేళ్ల నాగేంద్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో ఇలాగే జరిగింది. వచ్చే సమావేశానికైనా అందరూ హాజరు కావాలని ఎంపీడీఓకు సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాలరావు, వైస్ ఎంపీపీ చెంచల మధు, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణారెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి

మతిస్థిమితం లేని వ్యక్తికి ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట: మతిస్థిమితం లేక ఒంటిపై దుస్తులు లేకుండా బాష తెలియక రోడ్డుమీద తిరుగుతున్న 45 సం గల వ్యక్తిని గమనించిన భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛందసేవా సంస్థ డైరెక్టర్ డాక్టర్ కట్టెపల్లి సింహాద్రి రావు, భవానిలు హక్కున చేర్చుకొని బట్టలు ఇచ్చి భోజనం పెట్టి శనివారం ఆదరించారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ బిక్షటను డబ్బులిచ్చి వారిని చెడు అలవాట్లకు బానిసలు కానివ్వకుండా కడుపునిండా భోజనం పెట్టి బట్టలు ఇచ్చి ఆదరిస్తామని తెలిపారు. మతిస్థిమితం లేని వ్యక్తికి కౌన్సిలింగ్ ఇచ్చి మంచివ్యక్తిగా తయారు చేసి తన వివరాలు కనుక్కొని తనవారితో కలుపుతామన్నారు. బిట్రగుంట రైల్వే ఇనిస్టూట్ సెక్రటరీ మల్లికార్జున పుట్టినరోజు సందర్భంగా బి.ఎస్.ఆర్ యువసేన అధ్యక్షుడు షమీముల్లా ఆధ్వర్యంలో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని వారికి దుప్పట్లు, స్వీట్లు పంపిణీ అందజేశారు.కార్యక్రమంలో మురళి రెడ్డి, ఎస్ ఎస్ మీనా, ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు అవుల సురేష్, టి.శ్రీరాములు, అశోక్ నాయుడు, వి రమేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

శైవక్షేత్రాల సందర్శనకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-ఆత్మకూరు: అర్జున్ పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం పంచమఠ శైవ క్షేత్రాల సందర్శన కోసం ఆత్మకూరు ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కరిముల్లిస్సా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు నుండి అమరావతిలోని అమరారామం, భీమవరంలోని సోమేశ్వరారామం, పాలకొల్లులోని క్షీరారామం, ద్రాక్షారామంలోని భీమేశ్వరరామం, సామర్లకోటలోని కొమరారామం క్షేత్రాలకు ఆత్మకూరు బస్టాండ్ నుండి 3, 10, 17, 24 తేదీలలో రాత్రి 8 గంటలకు బస్సు బయలుదేరుతుంది, బస్సు ఛార్జీ రూ.2,700లకు నిర్ణయించినట్లు తెలిపారు. అదే విధంగా అరుణాచలంకు కూడా బస్సు నడుపుతున్నామని, రూ.1400 టికెట్ ధర నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ఆత్మకూరు డిఎం 9959225645, అసిస్టెంట్ మేనేజర్ 7382924753లలో సంప్రదించాలని కోరారు.

వసతి గృహాలు పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు: ఉమ్మడిజిల్లా న్యాయస్థానం ఆదేశాలమేరకు కోవూరు లోకదాలత్ చైర్మన్ , సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య కోవూరు మండలకేంద్రం లో ఉన్న నాలుగు వసతి గృహాలను శనివారం తనిఖీచేశారు. ముఖ్యంగా బాలికలు ఉన్నటువంటి వసతి గృహాలు కావడం తో ప్రతి గదిని కూలంకషంగా పరిశీలించారు . బిసి వసతి గృహంలో బాలికలు ఉండాల్సిన వాటికంటే అధికంగా ఉన్నారన్న విషయంకూడా న్యాయమూర్తి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఆరుబయట స్నానాలు చేయడం, బాత్రూములు సరిగాలేనికారణం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.ఆమె వెంట వసతిగృహ సంరక్షకులు లక్ష్మి, పద్మజ, మేరీ సుప్రజ, జ్యోతిరాణి రాంబాబు గంగాధర్లు ఉన్నారు.

క్వాలిటీ తేల్చకుండానే మార్ట్‌గేజ్ రిలీజ్‌లపై ఆనం పిల్

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్‌లో ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండానే బిల్డర్లు మార్ట్‌గేజ్‌లు రిలీజ్ చేయడంపై విచారణ ఆదేశించాలంటూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఈ పిల్ దాఖలు చేశారు. ఇందులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి, అవినీతి నిరోధకశాఖ డిజి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, నెల్లూరు మున్సిపల్ కమిషనర్, అప్పటి కమిషనర్లు ఐఏఎస్ అధికారులు డి.హరిత, వికాస్ మర్మత్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ డి.చంద్రులను ప్రతివాదులుగా చేశారు.

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నిర్మించి అపార్ట్‌మెంట్స్ నిర్మాణాలు పటిష్టంగా ఉన్నాయా లేదో, నివాసయోగ్యంగా ఉన్నాయా లేవో అనేది తేల్చకుండా 2019 జూన్ – 2024 జూన్ మధ్యకాలంలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేశారని పిల్‌లో పేర్కొన్నారు. ఆ కాలంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేశారన్నారు. అంతేకాకుండా బిల్డర్లకు మార్ట్‌గేజ్ డీడ్‌లను రిలీజ్ చేశారన్నారు. రూల్స్ ప్రకారం ఆ విధంగా చేయరాదన్నారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై విచారణకు ఆదేశించాలని కోరారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన నాటి మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లపై విచారణకు ఆదేశించాలన్నారు. ఈ పిల్‌ను హైకోర్టు విచారణ చేయనుంది.

పలుచోట్ల టిడిపి సభ్యత్వ నమోదు



కావలిలో



బుచ్చిరెడ్డిపాలెంలో



వింజమూరులో



ఉదయగిరిలో

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది అని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శనివారం ఆమె పాల్గొని మొదటగా కీర్తిశేషులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి సభ్యత్వాన్ని తాను కుటుంబ సభ్యుల తరపున స్వీకరించడం గర్వంగా భావిస్తున్నా నన్నారు. సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలుగా చేరి నాయకులుగా ఎదగాలని సూచించారు. స్థాపించిన 42 సంవత్సరాల తరువాత కూడా పార్టీ సుస్థిరంగా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థతే కారణమన్నారు. కార్యకర్తల సంక్షేమంలో దేశ రాజకీయ పార్టీలన్నింటిలోకి తెదేపా రోల్ మోడల్ అన్నారు. మంత్రి లోకేష్ బాబు చొరవతో 2 లక్షలు ఉన్న కార్మికుల ప్రమాద బీమా 5 లక్షల వరకు పెంచారన్నారు.జిల్లా పార్టీఅధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ని స్వార్థ, మానవత విలువలతో రాజకీయాలు చేసే విపిఆర్ దంపతులు పార్టీలో చేరడం శుభ సూచకమన్నారు.నిరంతరం ప్రజలకు సేవ చేసే వ్యక్తిత్వం కలిగిన వారికి మనమందరం అండగా నిలిచి మరికొంత ముందుకు పోయే విధంగా చేయాలన్నారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, అర్బన్, రూరల్ కన్వీనర్లు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు, పలువురు కౌన్సిలర్లు, తాళ్ల స్వామి, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-వరికుంటపాడు :టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సభ్యత నమోదు ప్రారంభించామన్నారు. సభ్యత్వ నమోదుకు రూ.100 సాధారణ రుసుం, రూ.5వేలు శాశ్వత సభ్యత్వ రుసుం ఉంటుందని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షలు బీమా వర్తిస్తుందని అదేవిధంగా సభ్యుడు కుటుంబానికి విద్య, వైద్య,ఉపాధి కోసం పార్టీ సాయమందిస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదుకు అర్హులన్నారు. సభ్యత నమోదుకు ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమ ంలో జెడ్పిటిసి నాగేంద్ర, తెలుగు యువత ముజే లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, టిడిపి నాయకులు పోక మహేష్, పొద మాధవ, గుర్రం గోపి, గొడుగులూరి రామకృష్ణ, చెక్క మాధవరావు, పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పి మాజీ చైర్మన్ పి. చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో సభ్యులుగా చేరడం ఒక వరంగా భావించాలని తెలిపారు.

ప్రజాశక్తి–ఉదయగిరి

టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పక సభ్యత్వం నమోదు చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక నివాస ఆవరణంలో టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు పిలుపుమేరకు రాష్ట్రమంతటా టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభమైందన్నారు. అందులో భాగంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి మండల వ్యాప్తంగా టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట రెడ్డి తెలిపారు.

ప్రజాశక్తి-వింజమూరు: స్థానిక బజారులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని కొందరికి సభ్యత్వం నమోదు పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను ప్రకారం శనివారం నుంచి రాష్ట్ర మంత్రులు కూడా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభసున్నారన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, కోడూరు నాగిరెడ్డి, గణపతి సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు, బాదుల్లా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజారిటీ ఇచ్చి, మంచి తీర్పు ఇచ్చిన కావలి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తెలిపారు. శనివారం కావలి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన తెలుగు దేశం పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ చెరొక లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యత్వాలను తీసుకున్నారు. టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, నియోజకవర్గ వాణిజ్య విభాగఅధ్యక్షులు కోట రమేష్, సీనియర్ టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి లక్ష రూపాయలు చెల్లించి, జీవితకాల సభ్యత్వాలను తీసుకున్నారు. అనంతరం బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ సాధించామని, సభ్యత్వాల్లో కూడా జిల్లాలో అగ్రగామిగా నిలిచి సత్తా చాటు దామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి తో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తున్నానని తెలిపారు.కార్యక్రమంలోపెద్దఎత్తున తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో మోసం

పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి-ఆత్మకూరు

ప్రేమ పేరుతో ఓ బాలికను వివాహితుడు మోసం చేయడంతో మనస్థాపానికి గురైన ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం, కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.అంతసాగరం మండలం, లింగంగుంట గ్రామానికి చెందిన హుస్సేన్ అనే వివాహితుడు కొత్తపల్లి గ్రామానికి చెందిన బాలికతో గత కొంతకాలంగా సన్నిహితంగా ఉన్నాడు. పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి శారీరకంగా లొంగదీసుకున్నాడు. తాను పిలిచిన చోటికి రాకపోతే లైంగిక దాడి చేసిన సమయంలో తీసిన వీడియోలను యూట్యూబ్, సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తానని బెదిరించాడు. బాలిక ససేమిరా అనడంతో తాను విద్యనభ్యసిస్తున్న కళాశాలకు వీడియోలను పంపిస్తాడన్న భయంతో బాలిక మనస్థాపానికిగురై నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు బాలికను ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపు తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ పలుమార్లు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా న్యాయం జరగలేదంటూ ఆమె తల్లి బోరున విలపిస్తుంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు చొరవ చూపి తమకు న్యాయం చేయాలని బాలిక తల్లి డిమాండ్ చేస్తుంది.

మద్యం షాపుల ఏర్పాటుపై ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్రాభివృద్ధి పేరుతో టిడిపి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం పాలసీ ప్రజల జీవితాలను నాశనం చేసేందుకు దోహదపడుతుంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే మద్యం విక్రయాలను నిలిపివేయాలి. జనవాసాల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంకటేశ్వరపురం ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణం అనుమతులు ప్రభుత్వం రద్దు చేయాలని ఐద్వా సంఘం ఆధ్వర్యంలో మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ ప్రాంతంలో జనవాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేసేందుకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని గడిచిన 10 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. మెడికోవర్ వైద్యశాల సెంటర్‌లో మద్యం దుకాణం ఏర్పాటు చేసుకొనేందుకు ఇచ్చిన అనుమతి రద్దు చేయాలని స్థానిక మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళలు చేస్తున్న నిరసన కార్యక్రమానికి వైసిపి నేతలు హాజరై తమ మద్దతు ప్రకటించారు.

వీక్షణం

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మున్సిపల్ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఎక్కువగా ఉందని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించి సబ్జెక్టు టీచర్ల కొరత ను తీర్చాలంటూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జిల్లా కమిటీ నిరసన కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉచిత ఇసుక పేరుతో చేస్తున్నటువంటి మోసాలపై జిల్లా వైసిపి నాయకులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని విఆర్‌సి సెంటర్ ప్రాంతంలోని డాక్టరు బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం నగర మహాసభలు దిగ్విజయంగా పూర్తయ్యాయి. అదే విధంగా రూరల్ సిపిఎం మహాసభలు దిగ్విజయంగా నిర్వహించుకునేందుకు ఆహ్వాన సంఘం సభ నిర్వహణలో ఆ పార్టీ శ్రేణులు తలమునకలై ఉన్నారు.టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యుత్ ఛార్జీల పెంపుదల ఉండదంటూ ఆర్భాటంగా చేసిన వాగ్దానానికి విరుద్దంగా ఛార్జీలను పెంపుదల చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ పాలనతో విసిగి వేసారిపోయిన ప్రజలు ఎన్నికల సమయంలో టిడిపి నాయకులు చేసిన వాగ్దానాలను, హామీలను నమ్మి ఓట్లేసి గెలిపించినందుకు కూటమి ప్రభుత్వం ఓటర్లకు తగిన గుణపాఠం చెబుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టర్మినల్ జిల్లా నుంచి మరో ప్రాంతానికి తరలించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో దశల వారీ పోరాటాలు నిర్వహించేందుకు ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశాన్ని వామపక్ష పార్టీలు, ట్రేడ్ యూనియన్ నాయకులు, పోర్టు కార్మికులు కలిసి నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో ఒక కమిటీని సైతం ఏర్పాటు చేసుకున్నారు.

సాయిబాబాకు నివాళులు

ప్రజాశక్తి-కావలి: అభ్యుదయ భావజాలం కలిగినప్రొ"జి.ఎన్.సాయిబాబాను 'ఊపా' చట్టం కింద అక్రమంగా అరెస్ట్ చేసి పదేళ్లపాటు జైలు లో నిర్బంధించి, సుప్రీం కోర్టు జోక్యంతో విడుదలై, రోగాలపాలై మృతి చెందాడని, అయనను స్ఫూర్తిగాతీసుకుని,అయన మృతికి కారణమైన కేంద్ర ఎన్.డి.ఏ. రాజ్య హింసకు వ్యతిరేకంగా అభ్యుదయ వాదులందరూ గొంతులు కలపాలని వక్తలు పిలుపునిచ్చారు.శనివారం స్థానిక వి. శివరామ సుబ్బయ్య భవన్(సిపిఎం కార్యాలయం)లో"ప్రొ"జి.ఎన్.సాయి బాబా సంస్మరణ సభను " ఓల్డ్ ఎస్.ఎఫ్.ఐ. స్టూడెంట్స్ నిర్వహించారు.ఈసందర్భంగా ఉపన్యాసకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం 19/1ఏ.అర్టి కిల్ భారత పౌరులందరికి సమాన హక్కులు, వాక్ స్వాతంత్ర్యపు, భావ స్వాతంత్ర్యపు హక్కులు కల్పిస్తున్నదన్నారు. తమకు నచ్చని వారిని జీవితకాలం నిర్బంధించి, 'ఊపా', పి. డి. లాంటి చట్టాలను అక్రమంగా ప్రభుత్వాలు ఉపయోగిస్తున్నారని, ప్రశ్నించే ప్రతి వారిగొంతులనుమనువాద,మతతత్వ వాద,కేంద్ర బిజెపిప్రభుత్వం నొక్కుతన్నదని విమర్శించారు.టి.వి.ఎం.ఎన్. ప్రకాశ రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో తాళ్లూరు మాల్యాద్రి, కిలారి వెంకటేశ్వర్లు, ఎం. రాజేంద్ర, డి.వి.రమణయ్య, రాధాకృష్ణయ్య, కే. హరినారపరెడ్డి, పి. మాధవరావు, జి. హాజరత్తయ్య, తోట వెంకటేశ్వర్లు, జి. మురళీకృష్ణ, వేణుగోపాల్, తదితరులు పాల్గొని, ప్రొ. సాయిబాబా చిత్రపటానికి పూల మాల వేసి, పూలతో ఘనంగానివాళులర్పించారు.

ట్రాఫిక్ కంట్రోల్ అధికారికి వినతి

ప్రజాశక్తి-కావలి: ఒట్టూరు మోడల్ స్కూలుకబస్సును పునరుద్ధరించాలని కోరుతూ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు కావలి ఆర్టీసీ డిఎంకి వినతి పత్రాన్ని అందజేశారు. కావలి ఆర్టీసీ ట్రాఫిక్ కంట్రోల్ అధికారి రామకృష్ణని కలిసి సమస్యపై విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించారు.రోడ్డునిర్మాణం పూర్తయ్యే వరకు మరో రూట్నుండి నడపాలని కోరారు.గత 15 రోజులుగా ఒట్టూరు మోడల్ స్కూలు కు బస్సు లేకపోవడం వల్ల విద్యార్థులు ఆటోల్లో వెళ్తున్నారు. విద్యార్థులకు ఆటో ఛార్జీలు భారంగా మారాయి. సంవత్సరం బస్సు పాస్ లు ఉన్న కూడా బస్సులు లేకపోవడం వల్ల ఆటోలకు ఛార్జీలు చెల్లించి వెళ్లాల్సిన దుస్థితిఏర్పడింది. ఆటో ప్రయాణం కూడా విద్యార్థు లకు అంత సురక్షితంకాదు. ప్రమాదాలు జరిగేఅవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈపరిస్థితుల్లో తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు ఒట్టూరు మోడల్ స్కూలుకు మరొక రూటు నుండి బస్సును నడిపి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్టీసీ అధికారులను కోరారు.



సన్మానిస్తున్న దృశ్యం

ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేయండి

ప్రజాశక్తి-జలదంకి

గోపనపాలెం పంచాయతీని అభివృద్ధిలో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలని స్థానిక సర్పంచ్ గండు వెంకారెడ్డి ఎంపీడీఓ ఎం. బ్రహ్మ య్యను కోరారు. వ్యాపార నిమిత్తం బెంగళూరు లోని ఆయన ఇటీవల స్వగ్రామానికి విచ్చేశారు.బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ఎంపీడీఓను కలిశారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓను మర్యాదపూర్వ కంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ గ్రామ రోడ్డు తీవ్రంగా దెబ్బతిందన్నారు. సొంత నిధులు వెచ్చించి రోడ్డును మరమ్మతులు చేశామన్నారు. రోడ్డుపలుచోట్ల గండ్లు పడ్డాయన్నారు. 40 ఎం ఎం కంకరతో డస్టుతో మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామం నుంచి తిమ్మసముద్రం రోడ్డు వరకు గల కిలోమీటర్ రోడ్డును మరమ్మతులు చేపట్టినట్లు తెలియ జేశారు. ఆర్టీసీ రాకపోకలకు ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేసినట్లు తెలిపారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి-బిట్రగుంట: కావలి నియోజకవర్గం లోని కొన్ని ప్రయివేటు పాఠశాలలో సేకరించిన విరాళాల చెక్కును బోగోలు మండలంలోని అక్క రాజు వారి కండ్రిగలోని వారు అందజేశారు. ఎం, కె ,ఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మనోహర్ నాయుడు. విశ్వనాథరావుపేట పంచాయతీలోని ఎస్, ఆర్, కె ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ గోపిశెట్టి శ్రీహరిబాబు, ముసునూరు లోని గ్లోబల్ పాఠశాల కరస్పాండెంట్ దామోదర్ నాయుడు, పలు ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు తెలుగుదేశం పార్టీ కావలి శాసనసభ్యుడు కావ్యకృష్ణారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరద బాధితులసహాయ నిధికి తమ వంతు చిన్న మొత్తం సహాయాన్ని అందించడం ఎంత ఆనందంగా ఉందని తెలిపారు.

ముళ్లచెట్లు తొలగింపు

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక తహశీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి విష సర్పాలకు నిలయంగా మారింది. ఆసుపత్రికి, తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, రాత్రి సమయంలో డ్యూటీ చేసే సిబ్బందికి ప్రమాదం పొంచి ఉందని వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనీల్ కుమార్ యాదవ్ మంత్రి ఆనం యూత్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు . వెంటనే స్పందించిన వారు తమ సొంత నిధులు వెచ్చించి జెసిబి సహాయంతో ఆవరణలోని ముళ్ల చెట్లను తొలగించి చదును చేశారు. అధికారులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి ఆనం యూత్ సభ్యులు గంగినేని శ్రీనివాసులు నాయుడు, మాలపాటి వెంకటేశ్వర్లు టీడీపీ యువనాయకులు వెంకట చౌదరి, చంద్ర చంద్ర, మాలపాటి సుబ్బానాయుడు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుతో 'మాలేపాటి'

ప్రజాశక్తి-కావలి: మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం అట్టహాసంగా ప్రారంభమైన తెలుగుదేశం పార్టీసభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బా నాయుడు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు హాజరయ్యారు.రాష్ట్రముఖ్యమంత్రివర్యులు, టిడిపి జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడు మాలేపాటి బ్రదర్స్ తో సుదీర్ఘంగా చర్చించారు.పార్టీ సభ్యత్వాలను అత్యధిక సంఖ్య లో చేర్పించాలని మాలేపాటి బ్రదర్స్ ను ఆదేశిం చారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యత్వానికి మాలేపాటి రవీంద్ర నాయుడు లక్ష రూపాయలు అందించి సభ్యత్వాన్ని పొందారు.

ఆదమరిస్తే అంతే....

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మండలంలోని దామరమడుగు గ్రామం నుంచి ఇసుక రీచ్‌కి వెళ్లే దారిలో ఉన్న పొర్లు కట్ట రోడ్డును వెడల్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రస్తుతం ఇసుక ద్వారా ప్రభుత్వం ఉచిత ఇసుకను అందిస్తున్న తరుణంలో నిత్యం టైరు బండ్లు, వాహనాల రద్దీ ఎక్కువైందన్నారు. ఈ తరుణంలో రోడ్డు వెడల్పు లేని కారణంగా ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ పొర్లు కట్ట ఎత్తుగా ఉండటంతో పాటు ఒకపక్క లోతైన కాలువ మరోపక్క పేదవారికి చెందిన పంట పొలాలు ఉన్నాయని ఆదమరిచి కాలువలో పడితే ప్రాణాలకే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ పొర్లుకట్ట రోడ్డును వెడల్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: అనారోగ్య బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కోవూరుకు చెందిన నిక్కుదల నాగేశ్వరరావుకు 8 లక్షల రూపాయలు, బుచ్చిరెడ్డిపాలెం పట్టణం కు చెందిన తిరుపతి వెంకటేశ్వర్లుకు 60వేల 500 రూపాయల చెక్కును అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధులతోపాటు వి పిఆర్ ఫౌండేషన్ ద్వారా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. అనారోగ్య బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

హుండీ అపహరణ

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని విడవలూరు వడ్డీ పాలెంలో పోలేరమ్మ గుడిలో గుర్తు తెలియని దుండగులు హుండీని, అమ్మవారి నగలు మంగళసూత్రం అపహరించుకపోయారని పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాలువకు మరమ్మతులు

ప్రజాశక్తి-కొండాపురం: మండలంలోని ఇసుక దామెర్ల పంచాయితీలోని మోపాడు రిజర్వాయర్ నుండి వచ్చే పంటకాలను ఆ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఇంద్రసేనారెడ్డి,ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు తన సొంత నిధులతో పదేళ్లుగా పూడిపోయిన కాలువను జెసిబితో పూడికను తీయించారు. ఈ కాలువ కింద సుమారు 80 ఎకరాలు సాగులో ఉంది. పదేళ్లుగా కాలువ కింద పంటలు లేకపోవడంతో కాలువ పూర్తిగా పూడిపో యిందని గ్రామస్తులు ఆయనను అడిగారు. మోపాడు ఏఈ కి తెలియపరిచి శనివారం ఆయన సొంత నిధులతోనే కాలువ పూడిక తీయించారు.

బ్రాందీ షాపును వెంటనే ఎత్తివేయాలి.

ప్రజాశక్తి-బిట్రగుంట: . బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట మెయిన్ రోడ్డుపై ఉన్న బ్రాందీ షాపును వెంటనే ఎత్తివేయాలి స్థానిక నాయకులు లేళ్ల పల్లి సుధీర్, నాటక రాణి భాస్కర్, అహ్మద్ బాషా , రవి, విశ్వనాధరావుపేట వార్డు సభ్యులు బొంత సుధీర్, జానకి రామయ్య స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు.

గొడవలకు దిగే వారిపై చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి: అక్రమంగా పొలాలను చదును చేస్తూ గొడవలకు దిగుతున్నా వారిపై చర్యలు తీసుకోవాలని క్రిష్ణంపల్లి గ్రామ కాపరస్తుడు కె. సుబ్బారెడ్డి తహశీల్దార్ ఎం సుభద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం బాధితుడు గతంలో కష్ణం పల్లి పంచాయతీ వెంగళరావు నగర్ రెవెన్యూ గ్రామస్తులకు కొందరికి ప్రభుత్వ భూముల సర్వే నెంబర్ 10, 13, 15, 16, 19, 41 లో ఇచ్చారని ఇప్పుడు కొంతమంది వాటిని అక్రమంగా చదును చేస్తూ అడిగిన వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారని వినతి పత్రంలో ఆయన వాపోయారు. ఈ సందర్భంగా స్పందించిన తహశీల్దార్ తమ సిబ్బందిని సమస్య పరిష్కారం కు గ్రామానికి వెళ్లాలని ఆదేశించారు. ఆర్ ఐ సురేంద్ర వీఆర్ వో సర్వేయర్ లతో సర్వే నెంబర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవి ప్రభుత్వ భూముల నిగుర్తించామని వాటిపై కొందరు అక్రమంగా చదును చేశారని వారిపై చర్యలు తీసుకుంటామని ఆ భూముల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు.

గీతాంజలి లో'సావిస్కార్ -2కె 24 సాంకేతిక సదస్సు

ప్రజాశక్తి-కోవూరు

ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల అయిన గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' లో శనివారం కళాశాల ట్రిపుల్. ఈ విభాగం 'సాపిష్కార్ –2కె 24' సాంకేతిక సదస్సును వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రాజెక్ట్ ఎక్స్ పో టెక్నికల్ క్విజ్ ట్రెజర్ హంట్, జనరల్ క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం, కళాశాల ప్రిన్సిపల్ డాకె. సందీప్ కుమార్ మాట్లాడారు.